రెండు రోజులుగా రెండుకాళ్లు ఒక చోట పెట్టి నిలబడలేదు అలివేలు.


ఉన్నోళ్లకు పండగ ఉత్సాహాన్ని ఆనందాన్ని ఇస్తుంది కానీ పేదోళ్లకు పండగొచ్చిందంటే నెత్తిన పిడుగు పడినట్లే.

చిరిగిన చెడ్డీతో స్కూలుకు పోలేక రోజూ పేచీ పెడ్తున్న కిట్టిగాడికి తప్ప కుండా పండక్కు చెడ్డీ చొక్కా కుట్టిస్తానని మాటిచ్చింది.

కిట్టిగాడికొక అక్క, ఒక చెల్లి ఉన్నారు. పన్నెండేండ్ల వయసున్న అలిమేలు పెద్దకూతురు కామాక్షి ఉన్న ఒక్క లంగా జాకెట్టు ఉతుక్కున్నప్పుడంతా కుచ్చిళ్లులేని వాళ్లమ్మ లోపలి లంగాతో చిరిగిన చీరను పైటగా వేసుకొని సర్దుకుంటూ వుంది.

నైలాన్ చీరలు పేదల పాలిటి కల్పవృక్షాలను కుంటుంది అలివేలు. అవి తొందరగా చినగవు. అలివేలు కట్టుకొనే చీరలు రంగు వెలసిపోయి ముడతలు పడి చూడ్డానికి కాస్త ఎబ్బెట్టుగా ఉన్నాయి. అయినా చిరుగులు లేని నైలాన్ చీరల్ని కట్టుకున్నప్పుడల్లా అవి తన పాలిట వరాలుగానే భావి స్తుంది అలివేలు..

దీపావళి పండక్కు తలా ఒక జత గుడ్డలైనా కొనాలని గట్టిగా నిర్ణయించుకుంది. చిన్నపిల్లలిద్దరూ టపాకాయలు కావాలని పేచీపెడ తారు. కనీసం తలా ఇరవై రూపా యలకు కాకరపూలో, మతాబులో కొనివ్వాలనుకొంది అలివేలు. కానీ నాలుగిండ్లలో పాచిపని చేస్తే



# నైవేద్యం

ఎం. కె. దేవకి

అలివేలుకు నెలకు ముట్టేవి ఐదొందల ఇరవై.

అందులో ఇంటి బాడుగ నూటయాభై ఇవ్వాలి. లెట్రిన్, బాత్రూం లేని చిన్న కొట్టమది. పిల్ల వయసు కొస్తావుంది. కనీసం ఒక చిన్న బాత్రూం వుండే ఇల్లు అద్దెకు తీసుకోవాలని వుంది అలివేలుకు. కానీ ఒక్కదాని సంపాదనతో అది సాధ్యంకాదు.

కట్టుకున్నోడు అలివేలు ముగ్గురు బిడ్డల తల్లయినాక ఇంకోదాన్ని మరిగినాడు. ఆ విషయం తెలిసిన్నాడు అలివేలు ఏడవలేదు. మొగుణ్ణి తిట్టలేదు. ముగ్గురు బిడ్డల్ని దీసుకొని ఇంటినుంచి వేరుగా వచ్చేసింది.

అదే అదననుకున్నాడు అలివేలు మొగుడు. తనకు నచ్చిన తాను మెచ్చిన సీతాకోక చిలకలాంటి సరోజినిని ఇంటికే తెచ్చుకున్నాడు. తాళి కూడా కట్టినాడని పుకార్లు. ఇల్లు వదిలిపెట్టినాక అలివేలు మనసులోకి మొగుడి గురించిన ఆలోచనైనా రాలేదు.

మనిషికి నీతుండాలన్నది అలివేలు సిద్ధాంతం. అది తప్పినాక ఆ మనిషి ఉన్నా ఒక్కటే లేకున్నా ఒక్కటే అనుకుంటుంది. అందుకే అంత సులభంగా కట్టుకున్నవాడిని వదిలించుకుంది.

అలివేలు అన్నీ ఉన్న ఇంట్లో పుట్టలేదు. కూలీ నాలే వాళ్ళింట్లో వాళ్ళ కడుపు నింపేది. ఇంట్లో మొత్తం తొమ్మిది మంది ఉండేవాళ్లు. అయినా ఏనాడూ కూరకు లేదు నారకు లేదు అని పాకులాడింది లేదు.

అలివేలు అవ్వ, తాత అరవై నిండిన వాళ్లు. వాళ్ళూ ఏదో ఒక పని చేసి నాలుగు శేర్ల జొన్నలో, రాగులో, నూకలో ఇల్లు చేర్చందే నిద్ర పొయ్యేవాళ్లు కారు.

అలివేలు తండ్రి మునెయ్య ఆ ఊరి మణేగారు వీరారెడ్డింట్లో జీతానికుండేవాడు. ఏటా జత బట్టలు, ఒక పుట్టెడొడ్లు, రెండు మణుగుల చింతపండు, ఇరవై బెల్లం ముద్దలు, ఒక గంప ఎండుమిరపకాలయతో పాటు తోటలో పండిన కాయకసుర్లు, ఇంట్లో ఉండే పండ్లు, ఫలహారాలు చెయ్యారా ఇచ్చేవాళ్లు.

మనెయ్య భార్య ఎంకటమ్మ తన మొగుడు జీతానికున్న వాళ్లింట్లో పొలం పనులకు కావలసిన కూలీ జనాల్ని పిల్చుకొచ్చి తనూ వాళ్లతో పాటు పనిచేసేది. అందరితోపాటు తనకూ కూలి గిట్టేది. అదనంగా రెడ్డోలింట్లో పేడ చెత్తతోసిపోసి సంవత్సరానికి రెండు కొత్త కోకలు గుంజుకొనేది.

మునెయ్య చెల్లెలు మాణిక్యం ముండమోసి పుట్టింట్లోనే ఉండేది. ఇంటిపనంతా ఆయమ్మే చూసుకున్నా రెడ్డోలింట్లో ఏదైనా విసిరేది, దంచేది, కారం కొట్టేది ఉన్నప్పుడు ఆ పని చేసేది.

అందుకు గాను రెడ్డి భార్య పాత చీరలతోపాటు విసిరిన రాగి పిండో, వడ్లు దంచిన నూకలో, కొట్టిన కారంపొడో చూసీ చూడకుండా ఇచ్చేది. ఎముక లేని చెయ్యి ఆమెది.

ఎంకటమ్మ నలుగురు పిల్లల్లో అలివేలు అందరి కంటే చిన్నది. ఒకన్న, ఇద్దరక్కలు దాన్ని కిందబెట్టకుండా ఎత్తి పెంచారు. ఏదైనా పని చెప్పినా 'పోమా' అంటూ వీధిలోకి పరిగెత్తే అలివేలును చూసి 'పుట్టింట్లో పనిచేసినోళ్లు అత్తగారింట్లో సుఖపడతారంటారు. అత్తింట్లో ఇది ఎట్లా బతుకుతుందో' అనేది మురిపెంగా చూస్తూ చిరునవ్వుతో ఎంకటమ్మ.

తల్లి మాటల్ని గుర్తు చేసుకున్న అలివేలు కండ్లలో నుంచి నీళ్లు ఉప్పెనలాగా దూకి బుగ్గల్ని తడిపేశాయి.



9 చుక్కలు
5 నిలువు
సందు

ఎ. హేమలత
జమ్మలమడుగు

అపురూపంగా పెరిగిన పిల్ల అని, పల్లెటూర్లో ఇస్తే ఎండలో కూలి నాలీ చెయ్యడం చేతకాదని, టౌన్లో రిక్షా దొక్కే రాంబాబుకు కట్నకానుకలిచ్చి పెళ్లి చేశారు. పెళ్లయిన కొత్తలో రాంబాబు బాగా చూసుకొనేవాడు.

తిన్నగా తాగుడుకు అలవాటుపడిన రాంబాబు అలివేలు జీవితాన్ని అతలాకుతలం చేసేశాడు.

అలివేలు ఆడుతూ పాడుతూ పెరిగినా చాలా నిక్కచ్చి మనిషి. సంస్కారవంతమైన కుటుంబంలో పుట్టి పెరగడం వల్లనేమో నిలువెత్తు నిజాయితీకి మారుపేరుగా నడుచుకొనేది అలివేలు.

అందుకే భర్త పరాయి స్త్రీతో సంబంధం పెట్టుకున్నాడని తెలియగానే వాడి కాళ్లా వేళ్లాపడి బతిమాలలేదు.

అంతగా బతకలేకపోతే పిల్లలతో పాటు ఏనుమ్యో గొయ్యో చూసుకుంటా గాని నీతిమాలిన వాడి మొహం మాత్రం చూడనని ఒట్టుపెట్టుకుంది.

అలా అని పుట్టింటికి పోవడానికి కూడా ఇష్టపడలేదు. ముసలి తల్లీ, తండ్రీ, మేనత్త ముగ్గురూ తన అన్న రెక్కల కష్టం మీదే బతుకుతున్నారు. కాలం మారింది. బావులెండి సేద్యాలు మూలబడినాయి.

చూసీ చూడకుండా గంపలకొద్దీ ముంచిపోసే మోతు బరువే కిలోల లెక్కన కొనుక్కొచ్చి తినే రోజులొచ్చేశాయి. పల్లెకుపోయి వాళ్లకు భారం కావడం అటుంచి అక్కడ బతికి బట్టకట్టడం అంత సులభం కాదనుకున్న అలివేలు ముందు చేస్తున్న రెండిండ్లతో పాటు మరో రెండిండ్లలో పనికి కుదిరింది.

పండగ మూడు రోజులుండగా కూడబెట్టిన రెండు వందల ఇరవై రూపాయలు తీసుకొని ముగ్గురు పిల్లలకు బట్టలు తేవడం కోసం బజారుకు పోయిన అలివేలు కొనకుండానే ఉసూరుమంటూ వెనుదిరిగింది.

ఏ షాపులో అడిగినా వందరూపాయలకు తక్కువగా ఏదీ దొరకలేదు. తిరిగి వస్తూ రోడ్డుమీద పెట్టుకొని అమ్ముతున్న బట్టల్లో చిన్నదానికి మాత్రం ఎనభై రూపాయలు పెట్టి నైలాన్ గౌను కొనుక్కొని ఇంటి దారి పట్టింది. ఆ గౌను చూసి చిన్న కూతురు సరస మురిసిపోతుంటే తనకు కొత్త బట్టలు, టపాకాయలు తేలేదని అలిగి అన్నం తినకుండా బయటికెళ్లిపోయాడు కిట్టిగాడు. వాడు రాత్రి ఎనిమిది గంటలైనా ఇంటికి రాలేదు. పనిచేసేవాళ్లు ఇంటికి రంగులేస్తుంటే సామాన్లు సర్దడం కోసం తను ఉండిపోవలసి వచ్చింది.

ఎనిమిది గంటలకు అలసిసొలసి ఇంటికొచ్చిన అలివేలు కొడుకు అడ్రసులేడని తెలిసి కంగారు పడిపోయింది.

'వెతికేది లేదా?' అంటూ పెద్దకూతురు కామాక్షిని తిట్టిపోసింది. ఆ వీధికి ఈ వీధికి వెతుక్కుంటూ పరుగులు తీసింది. చివరికి వాడు చదువుకునే బడి వరండాలో కన్పించాడు. ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి నిద్రపోయిన కొడుకును లేపి కోపంతో చెడామడా వాయించింది.

తల్లి చేతదెబ్బలు తిని కిట్టిగాడు ఇంటికి రానని మొరాయించాడు. అలివేలు ఎంతగానో బతిమాలింది. రేపు తప్పకుండా బట్టలు కొనుక్కొస్తానంది. వాడు కదలలేదు. కోపంతో పక్కనున్న ముండ్ల చెట్టు నుంచి బర్ర విరుచుకొని రెండు పీకింది. నొప్పికి తట్టుకోలేక వాడు గంతులేస్తుంటే కొట్టుకుంటూ ఇంటికి తరుముకొచ్చింది.

ఇంటికొచ్చాక అసహాయురాలైన అలివేలు కోపం దూదిపింజలా ఎగిరిపోయింది. కొడుకు గడ్డం పట్టుకొని అడుకుంటూ అన్నం తినిపించింది. తమ పరిస్థితిని వివరించింది. వాడు బెక్కుతూనే నిద్రలోకి తూలిపోయాడు. కానీ అలివేలుకు మాత్రం ఆ రాత్రి కంటి మీద కునుకు లేదు.

ఆర్థికపరమైన ఇబ్బందుల్ని తట్టుకోలేక ఈమధ్య చీటికి మాటికి పసిపిల్లల్ని కోప్పడుతుంది.

చిన్నప్పుడు దీపావళి పండక్కేకాదు ఉగాదికి, సంక్రాంతికి తనకు తప్పకుండా కొత్త బట్టలు కుట్టిచ్చే వాళ్లు అమ్మానాన్న.

సంక్రాంతి రోజు కొత్త బట్టలు గట్టుకొని గొబ్బి తట్టడానికి పోయేది తను. కొల్లో డొంక, ముచ్చుగుంట, బేత మంగళం చెరువు, పెరుమాళ్ల గుట్ట ఎక్కడెక్కడో తంగేడు పూలకోసం తాను పోతే వేళకు తిండి తినలేదని తన అత్త అన్నం క్యారీరులో పెట్టుకొని తోటదొడ్డి అంతా వెతుకుతూ వచ్చి కడుపునిండా అన్నం తినిపించి మరీ వెళ్లేది.

**తల్లి పనిలోకి వెళ్లేముందే తలస్నానాలు చేసి కొత్త బట్టలు కట్టుకున్నారు ముగ్గురు పిల్లలు చిన్నది సరసకుందనపు బొమ్మలాగా ఉంటుంది. పైగా దానికి కొన్న మెరూన్ కలర్ నైలాన్ గౌను చక్కగా అమిరింది.**

తన చిన్నతనమంతా అటలు పాటలతో ఆనందంగా గడిచిపోయింది. కానీ తన పిల్లలు.. అలివేలు కళ్లలో నీళ్లు పొరాడాయి. తనివి తీరా తన బిడ్డ శరీరాన్ని తడుముతుంటే తన చేతివేళ్లు కొడుకు తొడుక్కున్న చినిగిన చొక్కాలోకి చొచ్చుకుపోయాయి. పదకొండేండ్ల పడుచుపిల్లవాడు చినిగిన బట్టలతో స్కూలుకు వెళ్లాలంటే ఎంత నామోషీగా ఉంటుందో తనకేమీ తెలియంది కాదు. వాడి స్నేహితులు కూడా చిన్న చూపు చూస్తారని తనకు తెలుసు. తన నిస్సహాయతకు లోలోపలే కుమిలిపోయింది అలివేలు.

ఉదయం పనికి వెళ్లిన చోట పండగ ఖర్చులున్నాయని జీతం ముందే ఇవ్వమని బతిమాలింది. ఇంతకు ముందు పనిచేసినామె ముందే డబ్బు తీసుకొని పని ఎగ్గొట్టి పోయిందని ఇంటి ఇల్లాలు అరుంధతమ్మ ససేమిరా ఇవ్వనంది. మరో మహాతల్లి తన చేతిలో పైసా కూడా లేదని బుకాయించి తప్పించుకుంది.

రెండిండ్లలో చుక్కెదురైనా మూడో ఇంట్లో కూడా అడగడానికి సిగ్గుపడలేదు అలివేలు. యశోదమ్మ మారు మాట్లాడకుండా వందరూపాయలు తెచ్చి చేతిలో పెట్టింది. నెలకు తనకిచ్చే జీతమంతే. అందుకే ఎక్కువ అడగడానికి అలివేలుకు నోరు రాలేదు.

మొత్తం రెండొందల నలభైరూపాయల్లో ఇద్దరు పిల్లలకు బట్టలు, టపాకాయలు కొని పండగ కూడా గడపాలి.

నూనె, చింతపండు, బియ్యం, పప్పు, ఏదనుకున్నా చుక్కల్లోంటే ధరలు. గంజి మెతుకులతో కడుపు నిండడమే గగనంగా ఉంది.

మర్నాడు బజారుకు తన కొడుకు కిట్టిగాడిని కూడా వెంటబెట్టుకెళ్లింది. వాడప్పుడే పొడవులో తనను మించిపోయాడు. అందుకే వాణ్ణి అందరూ నిక్కరు కిట్టిగాడు అని ఎగతాళిగా పిలుస్తుంటారు. పాంట్లు కాకుండా నిక్కరుతో స్కూలుకు వస్తాడని ఆ విషయాన్ని చెప్పలేక చెప్పాడు వాడు. అలివేలుకు కూడా నిజమే అన్పించింది.

షాపులో వీలైనంత తక్కువ ధరలో పాంటు, షర్టు చూపెట్టమంది. వాడు చూపిన వాటిలో ఏదీ మూడొందలకు తక్కువలేదు. మళ్లీ రోడ్డుమీద పెట్టుకున్న అంగళ్లను ఆశ్రయించింది. సిటీలో అయితే అలాంటివి చాలా తక్కువ ధరలకు ఏవస్తువైనా రోడ్డుమీద దొరుకుతుందని వింది కానీ ఇలాంటి చిన్న బస్తీలో దొరకవని తేలిపోయింది.

పాపం ఉదయం ఏమీ తినకపోవడం వల్ల, ఎండలో ఎక్కినషాపు దిగినషాపుగా తిరగడం వల్ల శోష వచ్చినట్లనిపించింది. దీనంగా కిట్టిగాడివైపు చూచింది. కొత్త బట్టలొస్తాయన్న ఉత్సాహం వాడి మొహంలో కొట్టొచ్చినట్లు కన్పిస్తూంది.

'ఏమైనా తింటావా నాయనా!' అని అడిగింది. వాడికీ తెలుసు ఉన్నడబ్బులో ఖర్చుపెడితే అసలుకే మోసం వస్తుందని. అందుకే ఏమీ వద్దన్నాడు.

అలివేలు అరడజను అరటిపండ్లుకొని రెండు కిట్టిగాడి చేతిలో పెట్టింది. వాడు పండుతొక్కతీసి 'తీసుకోమ్మా' అన్నాడు. వద్దునాయనా నువు తిను.' అంది. అయినా వినలేదు వాడు. సగం పండు తుంచుకొని 'నాకు చాలు నువ్వు తిను' అంది.

ఒక షాపులో బట్టలు చూపిన తను 'తక్కువధరకు కావాలంటే బస్టాండుకు పొయ్యే దోవలో ఒక చిన్న పెట్టెంగడి ఉంది. అక్కడ దొరుకుతాయి' అన్నాడు.

మళ్లీ కాళ్ళీడ్చుకుంటూ అంత దూరమూ వెళ్లారిద్దరూ. మొదట పాంట్లు చూపెట్టమన్నారు. డెబ్బై రూపాయలకు నల్లరంగుపాంటు కొనుక్కున్నాడు. వాడికది చాలా నచ్చింది. దానిపైకి టీ షర్టు చూపమన్నారు. అరవై రూపాయలకు తక్కువలో లేదు. ఇక తప్పనిసరై అలివేలు కొనుక్కోమంది.

ఇంకో వందా చిల్లర మిగిలింది. దానితో పెద్దపిల్ల కామాక్షికి బట్టలైతే వస్తాయి కానీ నెలంతా ఇల్లు గడవడం కష్టం. పైగా పిల్లలు టపాకాయలు కొనుక్కోవాలని ముందు నుంచే ఆశ పెట్టుకున్నారు. 'నాయినా.. కిట్టిగా. ఈదుడ్లున్నాయిరా. అక్కకు గుడ్డలు కూడా కొనలేదు. ఇంట్లో సరుకుల్లేవు. టపాకాయలు కావాలా?' అని అడిగింది. వాడు వాళ్లమ్మ పరిస్థితిని అర్థం చేసుకున్నాడు. ''ఒద్దమ్మా. రమేశయ్యోలింటికి పోతా. వాళ్లు నాచేత కూడా కొన్ని కాలిపిస్తారు.'' అన్నాడు బట్టలొచ్చిన ఆనందం వాణ్ణి సర్దుకొనేట్లు చేసింది.

అప్పుకావాలన్నా ఇంక ఎక్కడా పైసా పుట్టదని తెలుసు. అందుకే ఇంటిదారి పట్టింది.

తనకు తేలేదని మొగం చిన్నబోయినా తల్లి కష్టాలను అర్థం చేసుకొనే వయసూ, తెలివీ కామాక్షికి ఉన్నాయి.

''నీకు తేలేకపోయినాను తల్లీ.'' అన్న తల్లితో ''ఇప్పుడు నాకెందుకమ్మా'' అని అంది. కానీ స్కూల్లో పిల్లలందరిలో తను ఎంత హీనంగా ఉందో కామాక్షికి తెలుసు. అలివేలు కష్టపడి ముగ్గురి పిల్లల్ని చదివిస్తూ ఉంది. బడిమానేసి తాను కూడా పని చేస్తానని కామాక్షి అంది కానీ తనే ఒప్పుకోలేదు.

వెల్ఫేర్ హాస్టల్ గురించి పక్కింటి రాజేశ్వరి చెప్పగా వింది. వచ్చే ఏడు ఆ ప్రయత్నమేదో చేసి ముగ్గురు పిల్లల్ని హాస్టల్లో పెడితే కొంతవరకు ఇబ్బందులు తగ్గుతాయి అనుకొంది అలివేలు.

కామాక్షి వద్దని వారిస్తున్నా అలివేలు తన పెళ్లి పట్టుచీరతో పావడ జాకెట్టు కుట్టించింది. అదే చీరను పైటగా వేసుకోవడానికి వీలు కాలేదు. గుడ్డ తక్కువబడింది. ఓ ముప్పై రూపాయలు పెట్టి ఓణీ కొంది. చిన్న పిల్ల ఏడు రూపాయలకు ఒక చిన్న బొమ్మ తుపాకీ, కేపు పెట్టెలు కొనుక్కుంది.

కిట్టిగాడి చేతిలో ఓ పదిరూపాయలు పెట్టి కాకర పూలు కొనుక్కోమంది. వాడు ఐదు రూపాయలకు చిన్న సీమటపాసులు కొనుక్కొని మిగిలిన ఐదురూపాయలు దాచిపెట్టుకున్నాడు.

ఎదురుచూసిన పండగ రానే వచ్చింది. పనిచేసే ఇండ్లలో ఇల్లు కడగడం, వాకిలి అలకడం, ముగ్గులు పెట్టడం, పిండి వంటలకు కావలసిన పిండి దంచడం, పండగనాడు, ముందురోజు అన్నీ అలివేలుతోనే చేయించుకున్నారు కానీ చెయ్యారా ఎవరూ ఏదీ పెట్టలేదు. అదే పల్లెలో అయితే ఇంట్లో వాళ్లందరూ తినగా మిగిలేంత పిండివంటలు పెట్టేవాళ్లు.

వాళ్లేమీ పెట్టరని అలివేలుకు ముందే తెలుసు. అందుకే పిల్లలకు గారెలొండి పెడదామని ఉదయమే పప్పు నానబెట్టి వెళ్లింది. ఒంటిగంటకు ఇంటికొచ్చి వంటపని మొదలుపెట్టింది.

తల్లి పనిలోకి వెళ్లేముందే తలస్నానాలు చేసి కొత్త బట్టలు కట్టుకున్నారు ముగ్గురు పిల్లలు. చిన్నది సరస కుందనపు బొమ్మలాగా ఉంటుంది. పైగా దానికి కొన్న మెరూన్ కలర్ నైలాన్ గౌను చక్కగా అమిరింది. పిల్లలకు చిక్కుదీసి తలలు దువ్వి, జడలు వేసి కాస్త ఆలస్యంగానే పనికి వెళ్లింది అలివేలు. 'పండగరోజు ఇంత ఆలస్యంగా వస్తే ఎలా' అని తిట్లూ దీవెనలు.

వాళ్లిండ్లలో పనిపూర్తి చేసుకొని అలివేలు వచ్చేటప్పటికి అన్నం వార్చి, చారు కాచి పప్పు రుబ్బే పనిలో ఉంది కామాక్షి. వాళ్లు అన్ని వంటలూ చేసుకున్నా దేవునికి పెట్టాలంటూ ఒట్టి చేతులతోనే పంపించారు అలివేలును. తను కూడా దేవునికి నైవేద్యం పెట్టాలనుకుందప్పుడే.

అలివేలు పొయ్యిమింద బానట్లో నూనె పోసి రుబ్బిన పిండిలో ఉప్పుకారం వేసి, ఉల్లిపాయలు కరివేపాకు తరిగి కలిపి వడలు వేస్తుండగా చిన్నపిల్ల ఆకలికి తట్టుకోలేక వచ్చి గారెల బుట్టలో చెయ్యిపెట్టింది. దేవునికి పెట్టాక తిందువని అలివేలు ఎంగిలి చెయ్యొద్దని చేతిలో ఉన్న కాడతో వారించబోయింది.

ఉలిక్కిపడి వెనకడుగేసిన సరస పక్కనున్న కట్టెలకు తట్టుకొని నూనె బాణలిపైన పడిపోయింది. బాణలి దొర్లుకోవడం, భగభగమండుతున్న పొయ్యిలోను, సరసపైన నూనె పడడం భగ్గున మండుతున్న మంట సరస కొత్త నైలాన్ గౌనుకు అంటుకోవడం క్షణాల్లో జరిగిపోయింది. అలివేలు కుడిచేతిపైన కూడా నూనె వొలికి కొంతమేర బొబ్బలెక్కాయి.

అలివేలు అరచిన అరుపులకు చుట్టుపక్కలవాళ్లు గుమికూడారు. పాపను ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆకలి కడుపులతో ఏడ్చే ఓపిక లేక కిట్టిగాడు, కామాక్షి, అలివేలు సొమ్మసిల్లి పడిపోయారు.

ఆస్పత్రికి చేరకముందే చిన్నారి సరస ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

ఆ విషయం తెలిసి గుండెలవిసేలా ఏడుస్తున్న అలివేలును, కిట్టిగాడిని, కామాక్షిని చూసి అందరి హృదయాలూ ఆర్ద్రమైనాయి. కానీ సరస ప్రాణాల్నే నైవేద్యంగా స్వీకరించిన శిలారూపంలో ఉన్న దేవునిలో మాత్రం ఎలాంటి కదలికా లేదు.

★